మదర్ తెరిసా సేవలు చిరస్మరణీయం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 252 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 06 సెప్టెంబర్ 2026




## 4 రాష్ట్రాల్లో జనగణన

### - ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న మిగతా2లో...

## ఉక్రెయిన్‌పై దాడులకు విరామం..

## పుతిన్ కీలక ఆదేశం



**మాస్కో సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):**రష్యా-ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న యుద్ధంలో శనివారం నాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌పై మూడు రోజుల పాటు దాడులను నిలిపివేయాలని రష్యా సైన్యాన్ని

మిగతా2లో...

# సీట్లు పెరిగితే

# 117 గెలుస్తాం

### - ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం

● కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా? ● సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా ● సిద్దిపేటలోనూ కాంగ్రెస్ దే గెలుపు ● వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చు ● ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదు ● ప్రజా సమస్యలు కేసీఆర్ ప్రస్తావించరా? ● ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం ● నకిరేకల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ● వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం



**హైదరాబాద్,సెప్టెంబర్05(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్ గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ. 22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని మిగతా2లో...

## 'చెత్త సేకరణ'ను రాంకీకి

## అప్పగించొద్దు



● ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ● లేదంటే సీఎం ఇంటి ముందే 1000 ఆటోల చెత్త పోస్తాం : కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** చెత్త సేకరణ కాంట్రాక్టును రాంకీ సంస్థకు అప్పగించే యోచనను విరమించుకోవాలని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. లేకుంటే వెయ్యి స్వచ్ఛ ఆటోల చెత్తను సీఎం ఇంటి ముందు పోస్తామని ఆమె మిగతా2లో...

# మూడు తరాల్ని

# ముంచేశారు

దగ్గర్లోనే కాంగ్రెస్‌ను నిషేధిత జాబితాలో పెట్టే రోజులు

పాలిటెక్నిక్ భూములపై ప్రభుత్వం కన్ను..జీవో 97ను అసెంబ్లీలో

ఎండగడతాం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్







## కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోంది

2ఏతో ప్రజల భూములను లాక్కునే కుట్ర

కేసీఆర్ ప్రభుత్వం బాటలో రేవంత్ కూడా..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



# 264 ఎకరాల్లో

# భారీ ప్రాజెక్ట్...

**హైదరాబాద్,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ. 70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కించుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ. 70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ డేటా సెంటర్ సామర్థ్యం మిగతా2లో...

దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి

గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం

దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సీఎం రేవంత్




## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, చైర్మన్

# సీట్లు పెరిగితే 117 గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్దిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్ధిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు. మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

# మూడు తరాల్ని ముంచేశారు

**కరీంనగర్,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** 'కాంగ్రెస్ పార్టీనే నిషేధిత జాబితాలో పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.. ఒక్క మంత్రినే బర్తరఫ్ చేయడం కాదు.. ఆ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులొచ్చాయి' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ.. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన 'యువ సమరభేరి' సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని డైలాగులు కొట్టి వెయ్యి రోజులు దాటినా ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. బకాసురుల్లా మేస్తూ, కుంభకర్ణుల్లా పడుకుంటూ, పందికొక్కుల్లా తింటూ పాలనను గాలికి వదిలేశారన్నారు. 'ఇన్ని రోజులుగా యువతను మోసం చేసిన ధోకేబాజ్ రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి. పేదల భూములను నిషేధిత జాబితాలో పెడుతున్న కాంగ్రెస్‌ను రాబోయే రోజుల్లో ప్రజలే నిషేధిత జాబితాలో పెట్టడం ఖాయం' అని అన్నారు. **పాలిటెక్నిక్ భూములపై కాంగ్రెస్ కన్ను..**సిరిసిల్ల, వేములవాడ (అగ్రహారం) పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులను కలిసి కేటీఆర్ మాట్లాడారు. జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 97 వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్, సిరిసిల్ల, కరీంనగర్‌లోని విలువైన పాలిటెక్నిక్ భూములు, ఆస్తులను ఇతర అవసరాలకు మళ్లించేందుకే ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జీవో 97ను రద్దు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ పర్యటనలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. **అలుగునూరులో త్రుటిలో తప్పిన ప్రమాదం** కేటీఆర్‌కు కరీంనగర్ శివారులోని అలుగునూరు చౌరస్తా వద్ద మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీ క్రేన్‌తో గజమాల వేసి సన్మానించాయి. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు కేటీఆర్‌కు పోటీపడి చేతినిండా రాఖీలు కట్టారు. కేటీఆర్ కారు వెనుక డోర్ తెరిచి కార్యకర్తలకు అభివాదం చేస్తున్న సమయంలో పక్క నుంచి వెళ్తున్న ఓ లారీ ఢీకొట్టడంతో కారు డోర్ స్వల్పంగా దెబ్బతిన్నది.

# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...

(మొదటి పేజీ తరువాయి)

గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు లిక్విడ్-కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది. ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే కంప్యూటింగ్ సామర్థ్యం వేగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలుగా మారుతున్నాయి. ఈ కంప్యూటింగ్ సదుపాయం తెలంగాణలో ఉండటం మనకు ఒక అదనపు ప్రయోజనం" అని రేవంత్ రెడ్డి అన్నారు. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణంలో గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడంతో పాటు, నీటి వినియోగాన్ని సమతుల్యం చేసే డిజైన్ విధానాలను పాటించనున్నట్లు కంపెనీ తెలిపింది.టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ తమ "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టు-ఇంటెలిజెన్స్" వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఏఐకి సిద్ధంగా ఉండే మౌలిక సదుపాయాలను టీసీఎస్ క్లౌడ్, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాలతో కలిపి ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు హైదరాబాద్‌కు అవసరమైన స్థాయి, ప్రతిభ, టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉన్నాయి" అని కృతివాసన్ అన్నారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతోపాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి.దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణా రావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### - రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# 4 రాష్ట్రాల్లో జనగణన

(మొదటి పేజీ తరువాయి)

జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (RGI – రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఉక్రెయిన్‌పై దాడులకు విరామం.. పుతిన్ కీలక ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు పుతిన్ ఆదేశించారు. క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. యుద్ధం ముగింపు కోసం చర్చలు జరిపే ఉద్దేశంతో అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లు మాస్కో చేరుకోవడంతో పుతిన్ తాజా ఆదేశాలిచ్చారు.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు కొత్త, స్పష్టమైన ప్రతిపాదన తన వద్ద ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చెప్పిన మరుసటి రోజే అమెరికా ప్రత్యేక ప్రతినిధుల మాస్కో పర్యటన చోటుచేసుకుంది.కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సైతం చర్చల వేళ దాడులు చేసుకోవద్దని శుక్రవారంనాడు రష్యాకు ప్రతిపాదించారు. తమ వైపు నుంచి ఎలాంటి దాడులు ఉండవని, ప్రత్యర్థి నుంచి కూడా ఇదే ఆశిస్తున్నామని చెప్పారు. ఉక్రెయిన్, రష్యా మధ్య వైమానిక దాడులు పెరిగిన సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు జరుగుతుండటం విశేషం. శుక్రవారం కీవ్‌లోన ఉక్రెయిన్ భద్రతా సంస్థ ఎస్‌బీయూ ప్రధాన కార్యాలయంపై రష్యా డ్రోన్ దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత జరిగిన అత్యంత ప్రముఖ దాడుల్లో ఇది ఒకటిగా చెబుతున్నారు. రాత్రికి రాత్రి 167 డ్రోన్లను రష్యా ప్రయోగించినట్టు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.

# ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతా వరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారో కోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచిం చారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ-బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.

# 'చెత్త సేకరణ'ను రాంకీకి అప్పగించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆమె స్వచ్ఛ ఆటో కార్మికులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం రాంకీ సంస్థకు చెత్త సేకరణ బాధ్యతలు అప్పగిస్తోందని, ప్రాపర్టీ ట్యాక్స్ లో కలిపి చెత్త పైసలు వసూలు చేస్తే తమ ఉపాధి దెబ్బతింటుందని కార్మికులు ఆమెతో వాపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాంకీ సంస్థకు లాభం చేయడానికి స్వచ్ఛ ఆటో కార్మికుల పొట్టకొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పొందుతున్న వారిని రాంకీ సంస్థకు జీతగాళ్లుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. స్వయం ఉపాధి ద్వారా మంచి ఆదాయం పొందుతున్న వారికి నెలకు రూ. 16 వేలు మాత్రమే జీతం ఇచ్చేలా రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని తప్పుపట్టారు. హైదరాబాద్ లో 20 వేల ఆటోల ద్వారా 40 వేల మంది స్వచ్ఛ ఆటో కార్మికులు ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చెత్త సేకరణ యథావిధిగా కార్మికులతోనే చేయించాలని ఆమె డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆటో కార్మికులకు ప్రభుత్వం రూ.20 లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. రాంకీ సంస్థ నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై సీఎం స్పష్టత నివ్వాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోంది

**హైదరాబాద్,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):**

సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి'తో ప్రజలను పీడించి ఏ విధంగా అధికారానికి దూరమైందో... ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని మండిపడ్డారు. హైడ్రా, క్యూర్, 22ఏ వంటి నిర్ణయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, 30 శాతం కమీషన్ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటే దారుణమైన పరాభవం తప్పదని స్పష్టం చేశారు. వెంటనే 22ఏ కింద చేర్చిన బాధితుల భూములపై రివ్యూ జరిపి, ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.

# మదర్ తెరిసా సేవలు చిరస్మరణీయం

**- ఫాతిమా నగర్‌లో మదర్ థెరిసా విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు**

**హనుమకొండ,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా ఫాతిమా నగర్‌లోని మదర్ తెరిసా విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మదర్ తెరిసాకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని పేదలు, నిరుపేదలు, అనాథలు, నిరాశ్రయులు, అభాగ్యుల కోసం మదర్ తెరిసా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా మానవ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆమె సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.మదర్ తెరిసా



చూపిన మానవతా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మదర్ తెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమి చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ,స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొని మదర్ తెరిసా సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కాసు మర్రెడ్డి, టామీ, ఆర్. రాజ్ మోహన్ రావు, ఎం భాస్కర్, బి దయాసాగర్ , అల్లం ప్రకాష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మత్యాస్ రెడ్డి, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# పుస్తకాల నుంచి పాలన వరకు.. విద్యార్థుల ప్రతిభకు వేదికగా స్వయం పాలన దినోత్సవం

**శ్రీనివాస రామానుజన్ హై స్కూల్‌లో వినూత్న విద్యా కార్యక్రమం**

**బాధ్యత, నాయకత్వం, క్రమశిక్షణకు ప్రాధాన్యం**

**హనుమకొండ,సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తరగతి గదిలో పాఠాలు నేర్చుకునే విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా, నిర్వాహకులుగా మారి విద్యా వ్యవస్థను నడిపిన వినూత్న కార్యక్రమానికి హనుమకొండలోని శ్రీనివాస రామానుజన్ హై స్కూల్ వేదికైంది. శనివారం స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు బోధన, తరగతి నిర్వహణ, క్రమశిక్షణ పర్యవేక్షణ, సహవిద్యార్థులకు మార్గనిర్దేశం వంటి బాధ్యతలను స్వీకరించి విశేష ప్రతిభ కనబరిచారు. పీసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీ-పీసీసీ సభ్యులు మల్లాది రామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి, కరస్పాండెంట్ ముచ్చ అరుణ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో









పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. పుస్తకాలకే పరిమితమైన విద్య కాకుండా బాధ్యతలను అనుభవించే అవకాశాలు కల్పించినప్పుడే విద్యార్థుల్లో నాయకత్వం, నిర్ణయ సామర్థ్యం, సేవాభావం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.డైరెక్టర్ లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడం పాఠశాల ప్రధాన ధ్యేయమని తెలిపారు.కరస్పాండెంట్ ముచ్చ అరుణ రాజిరెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చే విద్యా వాతావరణాన్ని సంస్థ కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన బోధనా నైపుణ్యం, నిర్వహణా సామర్థ్యం, ఆత్మవిశ్వాసం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

---

# కరీంనగర్‌లో 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు - అంబరాన్నంటిన సంబరాలు




**ఇందిరా చౌక్ వద్ద భారీ కేక్ కట్ చేసిన జిల్లా కాంగ్రెస్**

**7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, 15 లక్షల రేషన్ కార్డులు - మేడిపల్లి సత్యం**

**ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ రాజీనామా చేయాలి - డిమాండ్**

**కరీంనగర్‌లో ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు**

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.అనంతరం బాణాసంచా, డీజే సాంగ్స్ నడుమ నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రూపురెడ్డి కశ్యప్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఆహార ప్యాకెట్లను డా. మేడిపల్లి సత్యం పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..."10 ఏళ్ల గడీల పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వం కొలువుదీరి 1000 రోజులు పూర్తయింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు.1000 రోజుల్లో మా ప్రభుత్వం 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించింది. ప్రతి నియోజకవర్గంలో మొదటి విడత 3500, రెండో విడత 2000 ఇళ్లు ఇచ్చాం. 15 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు ఇస్తున్నాం.ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ. 3500 కోట్ల ప్రయాణాలకు ప్రభుత్వం రూ. 11,000 కోట్లు ఆర్టీసీకి చెల్లించింది. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.బీఆర్ఎస్ 10 ఏళ్లలో 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పుకుంటోంది, మేము 1000 రోజుల్లోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. మిగిలిన ఖాళీలకు కూడా నోటిఫికేషన్లు ఇస్తాం.ఫామ్ హౌస్ కే పరిమితమై 1000 రోజులు ప్రజల్లోకి రాని కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి. బీఆర్ఎస్ నాయకులు ఫ్రస్ట్రేషన్ లో ఏదేదో మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కడతారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పురుమల్ల శ్రీనివాస్, ఒడితెల ప్రణవ్,గడ్డం విలాస్ రెడ్డి, ఉప్పుల అంజని ప్రసాద్, సిరాజ్ హుస్సేన్, మల్లికార్జున రాజేందర్,గంట శ్రీనివాస్, పర్వత మల్లేశం, సరిల్ల ప్రసాదు, బుచ్చిరెడ్డి, మడుపు మోహన్, పులి ఆంజనేయులు గౌడ్, కొర్వి అరుణ్ కుమార్,శ్రావణ్ నాయక్, పురం రాజేశం,మల్యాల సుజిత్ కుమార్, వరాల నర్సింగ్గం, కాంతాల జగన్ రెడ్డి,చింతల కిషన్, కామ్రెడ్డి రాంరెడ్డి, మూల రవీందర్ రెడ్డి,సోమినేని తిరుపతి, చాంద్ పాషా, చర్ల పద్మ, కూర నరేష్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, సాయిని తిరుపతి, ఫహాద్, రాచకొండ ప్రభాకర్, తోటఅంజయ్య,కుర్ర పోచయ్య,యనమల మంజుల, శ్రీరాముల రమేష్, గడప శ్రీనివాస్, హస్త పురం తిరుమల, నాగుల సతీష్, కంకణాల జగదీశ్వర్, ఊకంటి రవీందర్ రెడ్డి, కుంభాల రాజు కుమారు, చిట్టు మల్ల రవీందర్,కొత్త తిరుపతిరెడ్డి, మా లోతు మహాలక్ష్మి, కూన దామోదర్, పజల్, స్వప్నశ్రీ, పడిశెట్టి భూమయ్య, శిల్ప, సిరిపురం లావణ్య నాగప్రసాద్, వేముల పుష్పలత, దన్న సింగ్, ఎస్ఏ మోసిన్, హైమద్ అలీ, కంకణాల అనిల్ కుమార్, ముస్తాక్, గూడెపు సారంగపాణి, సదానందం, ముద్దసాని రంగన్న, విక్టర్, అశోక రెడ్డి, హాజీ,మాజీ అలీ ఖాన్, వసీం, పెంట శేఖర్, అమీర్, బండి శరణ్య, కలీముద్దీన్, మార్కరాజు, కాశి పాక రాకేష్, మెతుకు కాంతయ్య, కర్రె పావని, మిట్టపల్లి కృష్ణయ్య, సాయిని రవి, సత్తినేని శ్రీకాంత్, అందే శంకర్, ఆసిఫ్ పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం






**పరకాల, సెప్టెంబర్ 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ "అజ్ఞానమనే చీకట్లను తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించేవాడే గురువు." సమాజంలో తల్లిదండ్రులు జన్మనిస్తే, ఆ జీవితానికి ఒక సార్థకతను, సరైన దారిని చూపించేది ఉపాధ్యాయుడు. కేవలం పాఠశాల విద్యకే పరిమితం కాకుండా, కళాశాల స్థాయిలో విద్యార్థులను ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సిద్ధం చేయడంలో డిగ్రీ కళాశాల అధ్యాపకుల పాత్ర అమూల్యమైనదని విద్యార్థులకు గుర్తుచేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. మల్లయ్య విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఐక్యూఏసీ (IQAC) కోఆర్డినేటర్ డాక్టర్ జి. రామకృష్ణ కళాశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఆధునిక బోధనా పద్ధతులను పాటించడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎ. అశోక్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య సంబంధాలు మంచిగా ఉన్నప్పుడే విద్యా ఫలాలు విద్యార్థులకు దక్కుతాయని తనకు విద్యను బోధించిన గురువులను గుర్తు చేశారు.ఉపాధ్యాయ దినోత్సవం అనేది కేవలం ఒక రోజు జరిగే వేడుక కాదు అది గురువు పట్ల నిరంతరం చూపవలసిన గౌరవానికి ప్రతీక అని విద్యార్థులు నిరంతరం సాధన సాధన చేస్తే ఫలితాలు అందుతాయని తెలుగు అధ్యాపకులు ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల అధ్యాపకులు బి.విజయ్ పాల్ రెడ్డి, మహేందర్ రావు, ఎం. సమ్మయ్య, కె. జగదీశ్వర్, జి. పావని, డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి. సంజయ్ కుమార్, డి.సతీష్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# కూడా చైర్‌పర్సన్ గుండు సుధారాణికి అభినందనలు

**- పూలమొక్క, శాలువాతో సత్కరించిన మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు**



**హనుమకొండ,సెప్టెంబర్ 05( పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (KUDA) చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గుండు సుధారాణికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం హనుమకొండలోని కూడా ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, 31వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గుండు సుధారాణికి పూలమొక్కను బహుకరించి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు సుపరిపాలన అందించాలని మామిండ్ల రాజు ఆకాంక్షించారు.

# పురుగుమందుల నాణ్యతపై వ్యవసాయ శాఖ నిఘా

**● ఎరువులు,పురుగుమందుల దుకాణంలో వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీ ● నాణ్యత లేని పురుగుమందులు విక్రయిస్తే సమాచారం ఇవ్వండి ● మల్లంపల్లి మండల ఏఓ నల్లెల్ల శ్రీధర్**




**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందేలా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 202627 వార్షిక లక్ష్యంలో భాగంగా సెప్టెంబర్ నెలకు నిర్దేశించిన టార్గెట్ మేరకు మల్లంపల్లి మండలంలోని వేంకటేశ్వర ఎరువులు, పురుగుమందుల దుకాణంలో పురుగుమందుల నమూనాను అధికారులు సేకరించారు. మల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో బిస్పైరిబాక్ సోడియం పురుగుమందు నమూనాను సేకరించారు. సేకరించిన నమూనాను నాణ్యత, ప్రమాణాల నిర్ధారణ కోసం హైదరాబాద్‌లోని మలక్‌పేట పెస్టిసైడ్ కోడింగ్ సెంటర్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు.పురుగుమందుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులు స్పష్టం చేశారు. నాసిరకం, నకిలీ పురుగుమందుల వల్ల రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దుకాణాల్లో తనిఖీలు, నమూనాల సేకరణ కొనసాగుతుందని తెలిపారు.రైతులు పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, లేబుల్, గడువు తేదీ,బ్యాచ్ నంబర్ తదితర వివరాలను పరిశీలించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నాణ్యత లేని లేదా అనుమానాస్పద పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# మల్లంపల్లి పల్లె దవాఖానలో బాలికలకు ప్రత్యేక హెచ్‌పీవీ టీకా కార్యక్రమం




**మల్లంపల్లి, సెప్టెంబర్ 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా మల్లంపల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో 1415 ఏళ్ల బాలికలకు ప్రత్యేక హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ బి. శ్రవణ్ కుమార్, మల్లంపల్లి ఉపసర్పంచ్ అంకం సురేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ బి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. హ్యూమన్ పాపిలోమా వైరస్ హెచ్ పి వివల్ల భవిష్యత్‌లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని, చిన్న వయసులోనే హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్‌ను నివారించడంలో గణనీయమైన రక్షణ పొందవచ్చని తెలిపారు. అర్హత కలిగిన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు ఇప్పించేందుకు ముందుకు రావాలని ఉపసర్పంచ్ అంకం సురేష్ కోరారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. పల్లె దవాఖాన సిబ్బంది అర్హులైన 1415 ఏళ్ల బాలికలను గుర్తించి వారికి హెచ్‌పీవీ టీకాలను అందించారు. టీకా ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాలికలు, తల్లిదండ్రులకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కమల, ఏఎన్‌ఎమ్‌లు మంజు, వసంత, హెల్త్ అసిస్టెంట్ రాజయ్య, ఆశా వర్కర్ సుజాత తదితరులు పాల్గొని టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### సనాతన ధర్మం, సంస్కృతిని భావితరాలకు అందించాలి: కన్నెబోయిన రాము యాదవ్

### అలరించిన చిన్నారులు, విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు






**ఫిర్జాదిగూడ, సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ నేతృత్వంలో వినాయక్ నగర్ కాలనీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువతతో పాటు ఎన్‌ఐఎఫ్‌డీ విద్యార్థులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన శ్రీకృష్ణరాధల వేషధారణలు, భక్తి గీతాలాపనలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కన్నెబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన సనాతన ధర్మం, భారతీయ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత ద్వారా మానవాళికి అందించిన కర్మ సిద్ధాంతాన్ని నిత్యజీవితంలో ఆచరించాలని, ధర్మబద్ధమైన మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పీఠం అధిపతి శ్రీ యోగేష్ ప్రభు భగవద్ధ్వజాన్ని ఆవిష్కరించిన అనంతరం గీతా సారాంశంపై ప్రసంగించారు. గీతా బోధనలు సర్వకాలీనమైనవని, దేశానికి, ధర్మానికి ఆపద ఎదురైనప్పుడు యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు రావాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ మాట్లాడుతూ.. రాము యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్జాదిగూడ, మేడిపల్లి పరిసర ప్రాంతాల్లో శ్రీకృష్ణాష్టమితో పాటు హిందూ పండుగలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తూ ప్రజల్లో సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వామి యాదవ్, బీజేవైఎం నాయకులు బండారు పవన్ రెడ్డి, కన్నె బోయిన శ్రీనివాస్, బీజేపీ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, వివిధ కాలనీల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టిన కార్పొరేటర్..





**కరీంనగర్, సెప్టెంబర్ 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** 59వ డివిజన్ ముకర్రంపురలో వీధి కుక్కల బెడదపై నివాసితుల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు చర్యలు చేపట్టారు. చిన్న పిల్లలపై కుక్కలు దాడులు చేస్తుండటంతో పాటు, ఫజ్ర్ నమాజ్ సమయంలో మసీదులకు వెళ్లే వృద్ధులపై కూడా దాడులకు పాల్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని 59వ డివిజన్ ఏఐఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ మజీద్ హుస్సేన్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీధి కుక్కల బెడదను అరికట్టి ప్రజల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అధికారులు స్పందించి డివిజన్‌లో వీధి కుక్కలను పట్టుకునే చర్యలు చేపట్టారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురదజల్లే ప్రయత్నం

### • బీఆర్ఎస్ విమర్శలకు అంకం సురేష్ ముదిరాజ్ కౌంటర్



**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 5:(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ములుగు జిల్లా ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంకం సురేష్ ముదిరాజ్ విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ములుగు జిల్లాకు జరిగిన అభివృద్ధిపై ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మంత్రి సీతక్క చొరవతో జిల్లాకు కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి వివిధ పనులు చేపడుతున్నారని తెలిపారు. మారుమూల పల్లెలు, గ్రామాల్లో సైతం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపడుతుంటే వాటికి సహకరించాల్సింది పోయి రాజకీయ కారణాలతో అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. ములుగు, మల్లంపల్లి మండలాల మున్సిపాలిటీ, ఏటూరునాగారం డివిజన్ ప్రకటన వంటి నిర్ణయాలు జిల్లాకు పరిపాలనా పరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చేవని సురేష్ అన్నారు. వీటితో పాటు స్థానిక ప్రజల చిరకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. **వరదల సమయంలో ప్రజలకు అండగా..** జిల్లాలో అకాల వర్షాలు, భారీ వరదలు సంభవించిన సమయంలో మంత్రి సీతక్క స్వయంగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు నష్టపరిహారం అందించడంతో పాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని విమర్శకులు గుర్తుంచుకోవాలన్నారు. **మహిళలు, యువతకు ప్రాధాన్యం** మహిళలకు కుట్టు మిషన్లు అందించడం, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ములుగుకు సాఫ్ట్‌వేర్ కంపెనీ తీసుకురావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, గద్దెల నిర్మాణం తదితర పనులకు ప్రాధాన్యం ఇచ్చి జాతరను విజయవంతంగా నిర్వహించడంలో ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిందన్నారు. **ప్రజలే అభివృద్ధికి సాక్ష్యం** ములుగు జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని సురేష్ పేర్కొన్నారు. ములుగు జిల్లాకు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో సీతక్క పాత్ర ఉందన్నారు. అభివృద్ధి పనులపై విమర్శలు చేసే ముందు గతంలో ఏం జరిగిందో, ప్రస్తుతం ఏం జరుగుతుందో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. మంత్రి సీతక్కపై గానీ, రాష్ట్ర ప్రభుత్వంపై గానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలని సురేష్ కోరారు.

# తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం అధ్యక్షునిగా కీర్తి రాజగోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



**హైదరాబాద్, సెప్టెంబర్ 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం అధ్యక్షుడిగా కీర్తి రాజగోపాల్ మేరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం గోషామహల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య కళాభవనం ఆడిటోరియంలో రాష్ట్ర మేరు కార్పొరేషన్ కన్వీనర్ సంఘ వెంకటరాజం, కో-కన్వీనర్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ, సంఘ మాజీ అధ్యక్షుడు కీర్తి ప్రభాకర్, అడ్‌హాక్ కమిటీ సభ్యులు, జేఏసీ నాయకులు, రాష్ట్ర మేరు మేధావుల సమక్షంలో సుమారు 8 గంటల పాటు రౌండ్‌టేబుల్ సమావేశం సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులంతా ఏకాభిప్రాయంతో తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు రాజగోపాల్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న అర్హులైన మేరు కులస్తులందరికీ కుట్టుమిషన్లు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతుగా ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో మేరు కులస్తులకు దక్కేలా సంఘం తరపున నిరంతరం అండగా నిలుస్తామన్నారు. తనపై పూర్తి విశ్వాసంతో ఈ పదవిని అప్పగించిన సంఘ వెంకటరాజం, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, కీర్తి ప్రభాకర్‌తో పాటు జేఏసీ నాయకులు, సంఘ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత తనపై మరింత కర్తవ్యాన్ని పెంచిందని, కులస్తుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయులను సత్కారించిన కౌన్సిలర్ గుగ్గిల దివ్య



**మల్లంపల్లి మండల పరిధిని సెప్టెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ సోమసుందరం మెమోరియల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ములుగు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిల దివ్య సుజన్ పాఠశాల హెచ్ఎం బలరాం, ఉపాధ్యాయులు రమేష్,రతన్ కుమార్లను సత్కరించారు. ఈ సందర్భంగా వారికి గిఫ్టులు, పెన్నులు, పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కౌన్సిలర్ దివ్య సుజన్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.







# సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

**కరీంనగర్, సెప్టెంబర్5(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, ప్రసంగాలతో అలరించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను సరైన మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్యతో పాటు విద్యార్థుల్లో సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ జీవితంలో ముందుకు సాగేందుకు మార్గనిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కోలా అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, అప్పిడి వకుళాదేవి, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, మేచినేని దేవేందర్ రావు, కొత్తూరి ముకుందం, కొంజర్ల మహేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశుమందిర్ బాలికలకు ఉచిత సిబిపి పరీక్షలు




**కరీంనగర్, సెప్టెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** బాలికల్లో రక్తహీనతను ముందుగానే గుర్తించి, వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320+ ఆధ్వర్యంలో ఉచిత సిబిపి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్ అనంతుల శివ ప్రసాద్, పూర్వ జిల్లా గవర్నర్, హనుమండ్ల రాజిరెడ్డి, పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ జన్మదిన సందర్భంగా శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జదీూ పరీక్షల ద్వారా హిమోగ్లోబిన్ స్థాయితో పాటు రక్తానికి సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలను పరీక్షించి, అవసరమైన విద్యార్థినులకు వైద్య సలహాలు, పోషకాహారం, తదుపరి చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు. స్థానిక మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 130 మంది విద్యార్థినులకు, శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో 200 మంది విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, బాలాజీనగర్, శ్రీనిధి, స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో జదీూ పరీక్షలు నిర్వహించి, రిపోర్టులను అందజేశారు. "ఆరోగ్యవంతమైన బాలికలు ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఆరోగ్యవంతమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ మోర భద్రేశం, ఉప గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్, హనుమండ్ల రాజిరెడ్డి, డా. ఎం.ఎల్.ఎన్. రెడ్డి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్, క్లబ్ అధ్యక్షులు ఎం. గంగాధర్, ఆర్. ప్రభాకర్ రెడ్డి, బి. రాజయ్య, పులాల శ్యామ్ తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం ఐక్య పోరాటం

**10న హైదరాబాద్‌లో ఉద్యోగుల మహాసభ.. ఖమ్మం నుంచి భారీగా తరలిరావాలి**

**పీఆర్సీ వెంటనే అమలు చేయాలి.. పెండింగ్ డీఏలు, బిల్లులు విడుదల చేయాలి**

**టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు**

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగుల న్యాయమైన హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ ఉద్యోగుల బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాద్‌లో జరగనున్న ఉద్యోగుల సభకు మద్దతుగా టీజీఈ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం ఖమ్మంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో భారీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, ఉద్యోగుల హక్కుల కోసం జరిగే ప్రతి ఉద్యమంలో ఖమ్మం ముందుంటుందని అన్నారు. 206 ఉద్యోగ సంఘాలతో టీజీఈ జేఏసీ ఏర్పడిందని, ప్రతి సంఘం సొంత ఎజెండాకు కాకుండా ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగాలని సూచించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, ఉద్యోగులు ప్రభుత్వం సమన్వయంతో పనిచేసినప్పుడే సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన బకాయిల్లో సుమారు రూ. 12 వేల కోట్లు జేఏసీ పోరాటాల ఫలితంగా చెల్లించడం సంతోషకరమన్నారు. అయితే హెల్త్ కార్డుల వినియోగంలో కొన్ని ఆసుపత్రుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోరాటం నుంచి వచ్చిన నాయకుడిగా ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని న్యాయం చేస్తారన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఖమ్మం ఉద్యమాల గుమ్మం.. ఇక్కడి ఉద్యోగులకు ఉద్యమాలు కొత్త కాదు" అన్నారు. జేఏసీ ప్రకటించిన 64 డిమాండ్లలో అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిందని, మిగిలిన ప్రధాన సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ నివేదిక ఆలస్యం కారణంగా ఉద్యోగులు ఇప్పటికే సుమారు మూడేళ్ల ప్రయోజనాన్ని కోల్పోయారని, వెంటనే పీఆర్సీ నివేదిక అందించి రెండు నెలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయడంతో పాటు ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ. 10 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతి నెల రూ. 2 వేల






కోట్ల చొప్పున బకాయిలు చెల్లించి ఉద్యోగులకు ఊరట కల్పించాలని అన్నారు. "మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వంలో భాగస్వాములమే. మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తే 13 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వానికి అండగా ఉంటారు" అని ఏలూరి స్పష్టం చేశారు. ఉద్యోగుల ఉద్యమం పూర్తిగా గాంధేయ మార్గంలో శాంతియుతంగా కొనసాగుతుందని, మంత్రులు, వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా విమర్శించే విధానాన్ని జేఏసీ ఖండిస్తుందని తెలిపారు. ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించే సభను ప్రభుత్వం ముందుగానే స్పందించి అభినందన సభగా మారుస్తుందా.. ఉద్యోగుల నిరసన సభగా మారుస్తుందా అన్నది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పెండింగ్ డీఏల విడుదల, రెండో పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పెద్దఎత్తున ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు చావ రవి, దామోదర్ రెడ్డి, సదానంద గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొంగర వెంకటేశ్వరరావు, కొనిదెన శ్రీనివాస్, మోదుగు వేలాద్రి, అమరనేనీ రామారావు, పుల్లయ్య, కృష్ణ చైతన్య భార్గవ్, సుబ్బయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, గోపీచంద్, వేణు, ఏసుపాదం, రమణ యాదవ్, బిక్కు, వెంకటరమణ, కోటి లింగయ్య, వెంకటేశ్వర్లు, బెజ్జంకి ప్రభాకరచారి, తాళ్లూరి శ్రీకాంత్, కట్ట శేఖర్, టీపీటీఎఫ్ విజయ్, ఎలమద్ది వెంకటేశ్వర్లు, హరికృష్ణ కోణార్, కొమరగిరి దుర్గాప్రసాద్, జెడ్ఎస్ జైపాల్, దుర్గభవాని, పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె. రంజాన్, ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, అస్లాం, గుర్రం శ్రీనివాసరావు, విజయ, రాధికా రెడ్డి, కోమలి, వీరన్న, కృష్ణ, మున్సిపల్ సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

---

# బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న యువకుడికి కేటీఆర్ భరోసా

**"ధైర్యంగా ఉండు తమ్మీ.. త్వరలోనే మీ ఇంటికి వస్తా"**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో**

**బాధితుడితో కేటీఆర్ వీడియోకాల్**

**పెనుబల్లి, సెప్టెంబరు 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బోన్ క్యాన్సర్‌తో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసా కల్పించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో బాధిత యువకుడితో కేటీఆర్ వీడియోకాల్‌లో మాట్లాడారు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్‌కు చెందిన బన్నె మణికంఠ యాదవ్ బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం కుటుంబం భారీగా ఖర్చు చేసినప్పటికీ, ఆర్థిక



పరిస్థితులు సహకరించకపోవడంతో ప్రస్తుతం మణికంఠను ఇంటికి తీసుకువచ్చి కుటుంబ సభ్యులు సంరక్షిస్తున్నారు. మణికంఠ పరిస్థితిని తెలుసుకున్న సండ్ర వెంకట వీరయ్య వెంటనే ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆవేదనను తెలుసుకుని, కేటీఆర్‌కు పరిస్థితిని వివరించి బాధిత యువకుడితో వీడియోకాల్ మాట్లాడించారు.

**కేటీఆర్ ఆప్యాయతతో భరోసా** వీడియోకాల్‌లో మణికంఠతో కేటీఆర్ ఆప్యాయంగా మాట్లాడారు. తమ్మీ ధైర్యంగా ఉండు నీకు, నీ కుటుంబానికి మేము అండగా ఉంటాం. చికిత్సకు ఎంత ఖర్చయినా అవసరమైన సహాయం అందించేలా చూస్తాం. భయపడకు ధైర్యంగా ఉండాలి అంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మణికంఠ సార్.. మిమ్మల్ని ఒక్కసారి నేరుగా కలిసి మాట్లాడాలని ఉంది అని కేటీఆర్‌ను కోరారు. అందుకు కేటీఆర్ స్పందిస్తూ తప్పకుండా తమ్మీ త్వరలోనే మీ ఇంటికి వస్తా అప్పటివరకు ధైర్యంగా ఉండాలి అని హామీ ఇచ్చారు. కేటీఆర్ ఆప్యాయంగా మాట్లాడి ధైర్యం చెప్పడంతో మణికంఠ, ఆయన కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. కష్ట సమయంలో తమకు అండగా నిలిచిన సండ్ర వెంకట వీరయ్య, కేటీఆర్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు రావడం మానవత్వానికి నిదర్శనమని స్థానికులు అభినందించారు.

---

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ యువ నాయకుడు ఎండి పాషా ఆగ్రహం**



**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 5: (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ యువ నాయకుడు ఎండి పాషా తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్లు పొందిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటి అమలుపై మౌనం వహించడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ యువత ఉద్యమాలకు సిద్ధమవుతుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజల ముందుకు తీసుకెళ్తామని ఎండి పాషా హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన.. 200 బైక్‌లతో భారీ ర్యాలీ





**ములుగు , సెప్టెంబర్ 5 ( పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ ములుగు జిల్లా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వెంకటాపురంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 200 బైక్‌లతో చేపట్టిన ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ఇంతకుముందు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోధబోన బుచ్చయ్య, వాజేడు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, ఎండి వలీబాబా, ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# బీఆర్ఎస్ రణభేరి దద్దరిల్లిన సత్తుపల్లి

**- విద్యార్థులు, నిరుద్యోగులతో సండ్ర వెంకట వీరయ్య భారీ ర్యాలీ**





**సత్తుపల్లి, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల సమయంలో యువత, విద్యార్థుల భవిష్యత్తును మార్చుతామని యూత్ డిక్లరేషన్ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై పోరుబాట లో భాగంగా సత్తుపల్లిలో విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ర్యాలీలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ 100 రోజుల్లో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయినా ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, విద్యా భరోసా కార్డులు వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గురుకుల విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సండ్ర ఆరోపించారు. జిల్లాకో యూపీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన, పోటీ పరీక్షల దరఖాస్తు



రుసుముల మినహాయింపు వంటి హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్‌లోని ప్రతి అంశంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా వెంటనే హామీలను అమలు చేయాలి. లేదంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని సండ్ర హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త 1000 రోజుల నిరసన కార్యక్రమాల్లో యువత, విద్యార్థుల సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తోంది.

---

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కల్లూరు, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ గ్రామర్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జనీమియా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విజయమే తమకు నిజమైన ఆనందమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గురువుకు వందనం.. జ్ఞానానికి అభివందనం

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసే గురువుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. అక్షరాలు నేర్పిన తొలి గురువు నుంచి జీవిత విలువలు బోధించిన ప్రతి ఉపాధ్యాయుడి కృషి విద్యార్థుల ఎదుగుదలలో చెరగని ముద్ర వేస్తుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు కె.తిరుపతి, ఈ.జ్యోత్స్నాదేవి, అధ్యాపకులు సీహెచ్.విశ్వనాథ్‌రెడ్డి, జి.ప్రభాకర్, డి.మహేష్, ఎం.శ్రీధర్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సీఐ చేతుల మీదుగా ఘన సన్మానం




**జమ్మికుంట, సెప్టెంబర్ 5, (పీసిడబ్ల్యూ న్యూస్):** తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితంలో అత్యున్నత స్థానం ఉపాధ్యాయులదేనని జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థులు గురువులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రామకృష్ణ గౌడ్ తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని వృత్తులకు పునాది వేసేది ఉపాధ్యాయ వృత్తేనని, సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని సీఐ రామకృష్ణ గౌడ్ శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీటీఎల్ఏ అధ్యక్షుడు రహమాన్, సీనియర్ జర్నలిస్టులు నసిరుద్దీన్, యూసుఫ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అరోరా కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**హనుమకొండ, కేయూ క్రాస్ రోడ్, సెప్టెంబర్ 05:** హనుమకొండలోని అరోరా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రజిని మాట్లాడుతూ... తల్లిదండ్రుల తర్వాత గురువునే దైవంగా కొలిచే సంస్కృతి మనదని, అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అని అంటారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, గురువు ఆ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సన్మార్గంలో నడిపించి వారి పురోగతికి బాటలు వేస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, విద్యార్థులు అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అశోక్, సతీష్, సంతోష్, రమేష్, సుమలత, జమాల్, ప్రవీణ్, శివకుమార్, రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ ఎంపీపీఎస్‌లో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

## - ఉపాధ్యాయులు శ్రీనివాస్, అఖిల్ పాషాలకు ఘన సన్మానం



**మల్లంపల్లి మండల ప్రతినిధి సెప్టెంబర్ 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనగర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్ గారు, అఖిల్ పాషా గార్లను శ్రీనగర్ గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ గారు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను ఉపాధ్యాయులు నేర్పుతున్నారని కొనియాడారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తారని, వారి బోధనలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీనగర్ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ గ్రామ ప్రజల సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం ఆడబిడ్డ వివాహానికి రూ.10,116 కానుక అందజేసిన గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న



**గంగాధర సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తన నిజాయితీని చాటుకున్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామానికి చెందిన వేముల శంకరమ్మ-కీ.శే.రవీందర్ గార్ల కుమార్తె సోని వివాహాన్ని పురస్కరించుకుని, శనివారం సోని వివాహానికి హాజరైన సర్పంచ్ దంపతులు రూ.10,116 నగదును పెళ్లి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ లక్ష్యమని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు తమ వంతు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల హామీని గుర్తుపెట్టుకుని మరీ సహాయం చేసిన సర్పంచ్ ఉదారతపై శంకరమ్మ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్యాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ, ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు గంట కిషన్, చిందం రాజు, కట్ల వసంత నారాయణ, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు అండగా బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి

**గ్రామస్తులతో కలిసి సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లిన జయపాల్ రెడ్డి**

**ముంపు గ్రామంగా ప్రకటించేంత వరకూ... అండగా నిలుస్తామని భరోసా.**



**గంగాధర సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులకు బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి అండగా నిలిచారు. కరీంనగర్ లో నిర్వహించిన యువ గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. నగరంలోని త్రిదా హోటల్లో కేటీఆర్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణపూర్ ముంపు గ్రామ బాధితులను ఆయన కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. ముంపు గ్రామ బాధితుల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపూర్ గ్రామస్తుల సమస్యలను సమూలంగా వివరించారు. కాగా సానుకూలంగా స్పందించిన కేటీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ముంపుగ్రామంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నారాయణ పూర్ గ్రామస్తులకు అండగా నిలుస్తానని... జయపాల్ రెడ్డి భరోసా కల్పించారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం ముంపుగ్రామ బాధితులకు భోజన వసతి కల్పించారు.

# నేత్రదానంపై అవగాహన కల్పించిన లయన్స్ క్లబ్



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో రేకుర్తిలోని డా. భాస్కర్ మాడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్‌లో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో పాటు వారి వెంట వచ్చిన బంధువులకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా చూపు లేని వారికి వెలుగును ప్రసాదించవచ్చని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడంతో పాటు, ఇతరులను కూడా నేత్రదానానికి ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం నేత్రదానం చేస్తామని, ఇతరులతో కూడా నేత్రదానం చేయిస్తామని రోగులు, వారి బంధువులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్, ట్రస్టుబోర్డు సభ్యులు ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సత్తు మల్లేశం గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి చైతన్య జైన్తో పాటు జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో సత్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# స్థలాల సాధనే లక్ష్యం...పాదయాత్ర ఆరంభమే..!

**- టీడబ్ల్యూజేఎఫ్ ఇండ్ల స్థలాల పాదయాత్ర ముగింపు సభలో ఫెడరేషన్ రాష్ట్ర నేతలు రఘు, రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

**- మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు : కాంగ్రెస్ నేతలు నూతి, పువ్వాళ్ల**

**- జర్నలిస్టుల ప్రతీ పోరాటానికీ మద్దతు : వామపక్షాల నేతలు నున్నా, బాబు, పుల్లయ్య, మధు**

**- టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రకు ప్రజాసంఘాలు, పార్టీల సంఘీభావం... భవిష్యత్తు పోరాటాలకు తోడుంటామని హామీ**














**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇండ్ల స్థలాల సాధనలో పాదయాత్ర ఆరంభం మాత్రమేనని... అవి సాధించేవరకూ ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ -2843) రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగే రఘు, బి. రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటానికి అండగా నిలవాల్సిన మిగిలిన జర్నలిస్టు సంఘాలు వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత నెల 22వ తేదీ నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం ఖమ్మం నియోజకవర్గంలో కొనసాగింది. అనంతరం ఎస్ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన ముగింపు సభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా నేతలు ప్రసంగించారు. ముందుగా ఇటీవల ఆకస్మిక మృతి చెందిన జర్నలిస్టులు కూరాకుల గోపి, మందా సత్యానందం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొనసాగిన సభలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ప్రసంగించారు.

**జర్నలిస్టుల నాయకులే జర్నలిస్టుల గొంతును నొక్కే యత్నం : టీడబ్ల్యూజేఎఫ్** జర్నలిస్టుల నాయకులే జర్నలిస్టుల గొంతును నొక్కే చర్యలను ఇప్పటికైనా విరమించుకోవాలని... ఇండ్ల స్థలాలు జర్నలిస్టుల చిరకాల వాంఛ అని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగే రఘు, బి. రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు ముందుకు వచ్చిన వివిధ యూనియన్ ల జర్నలిస్టులను అడ్డుకునే చర్యలు సహేతుకం కాదన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఎటువంటి పోరాటానికైనా వెనుకాడేది లేదన్నారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకూ పూనుకుంటామని హెచ్చరించారు. ఏ కోటాలో ఏ ప్రాతిపదికనైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు పోరాటాలకూ వెన్నుదన్నుగా నిలవాల్సిందిగా కోరారు. పాదయాత్ర అంటే పాదాలమీద నడిచే యాత్ర కాదని... ప్రాణం పెట్టి నడిచే యాత్ర అని పేర్కొన్నారు.

**మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం : కాంగ్రెస్ నేతలు** జిల్లా మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకు వెళ్లి ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో ఏ రాజకీయ పార్టీకీ అభ్యంతరాలు లేవని, అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో ఉన్నాయన్నారు. అయినప్పటికీ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ఏర్పడుతున్న అవరోధాలను అధిగమించి ముందుకు వెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

**జర్నలిస్టుల ప్రతి పోరాటానికీ మద్దతు : వామపక్షాలు, ప్రజాసంఘాలు నేతలు** జర్నలిస్టుల ప్రతి పోరాటానికీ తమ మద్దతు ఉంటుందని వామపక్షాల నేతలు సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు ఎర్ర బాబు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నేత సీవై పుల్లయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మధు, సామాజిక తెలంగాణ నాయకులు డాక్టర్ కేవీ కృష్ణారావు, బీఎస్పీ నాయకులు ఉపేందర్ సాహు, ముస్లిం లీగ్ నాయకులు బాజీబాబా, తెలంగాణ మైనార్టీ ఉద్యోగుల సంఘం నాయకులు అస్లాంఖాన్, ప్రకటించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పాదయాత్ర చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలను అభినందించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో టీడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన ప్రతి ఆందోళనకూ అండగా ఉన్నామని, భవిష్యత్తులో చేపట్టే ఆందోళనలకూ మద్దతుగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాలు స్పందించి చట్టబద్ధంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ఎర్ర జెండాలు పాతైనా స్థలాలు ఇప్పిస్తామన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రకు అడుగడుగునా సంఘీభావం** సభకు ముందు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. టీఆర్ఎస్, బీఎస్ఎఫ్ ఐ నేతలు మద్దతు ప్రకటించారు. పాదయాత్రలో భాగంగా ఖమ్మం అర్బన్, రూరల్, రఘునాథపాలెం తహశీల్దారు లకు వినతిపత్రాలు సమర్పించారు. వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్బన్ తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కాల్వొడ్డు, మయూరి సెంటర్, వైరా రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రఘునాథపాలెం తహశీల్దారు కార్యాలయం వరకూ సాగింది. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా సాగిన పాదయాత్ర బృందాన్ని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, వ్యవస్థాపక అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు నలుబోల మధుశ్రీ, సీహెచ్ బాలకృష్ణ, టిఎస్ చక్రవర్తి, యాకేష్, జానీపాష, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి మాధవరావు, ఫయాజ్, గణేష్, శరత్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, అర్షద్, కర్ణ, లక్ష్మారెడ్డి, మోహన్ రావు, భవాని, వేణు, గంగాధర్, జి. వెంకటేశ్వర్లు, కిరణ్, పవన్, వెంకటేశ్, అంజయ్య, జావీద్, షకీల్, 200 మందికి పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

---

## 9వ వార్డు అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



**పరకాల, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు అభివృద్ధి పనులపై కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో 9వ వార్డులోని ప్రధాన సమస్యల పరిష్కారానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దామెర చెరువు మత్తడి కాలువ నిర్మాణంతో పాటు బస్టాండ్ నుంచి ఆర్టీసీ డిపో వరకు సైడ్ డ్రైనేజీ నిర్మించాలని కోరారు. అలాగే వార్డులో అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కౌన్సిలర్ పూర్ణాచారి కోరారు.

---

## ఉపాధ్యాయుడే సమాజానికి మార్గదర్శి

**తరగతి గది భారత భవిష్యత్తును మారుస్తుంది**

**రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉపాధ్యాయుడే సమాజానికి మార్గదర్శి అని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని శనివారం పెన్షనర్స్ భవన్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు లు మాట్లాడారు. గురుస్థానం ఎప్పటికీ మారదని, దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందని ఉపాధ్యాయుడు చిత్తశుద్ధిగా పనిచేసే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఉపాధ్యాయులంతా సమిష్టిగా కృషి చేయాలని తెలుపుతూ సర్వేపల్లి నీ ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని తెలిపారు. జిల్లా నాయకులు టీ జనార్దన్, కాజా మొయినుద్దీన్, జానయ్య, సీతారామయ్య, శ్రీనివా సరావు, రమణ యాదవ్ తో పాటు నగరశాఖ నాయ కులు ఆదినారాయణ, చావగాని బాబు, సత్యనారా యణ, రాధాకృష్ణ, దొడ్డ రమేష్, బాబురావుతో పాటు 100 మందికి పైగా రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## కేజీబీవీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**- బాల్యవివాహాల నిర్మూలనలో ఉపాధ్యాయులది కీలక పాత్ర**

**- ఏఐడీ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె శ్రీనివాస్**








**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశ రెండవ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కేజీబీవీ న్యూ లక్ష్మీపురం నందు ఏఐడి సేవా సంస్థ కేజీబీవీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐడీ సేవా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ... ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో అతి గొప్ప మైలురాయి చేరుకున్నామని అన్నారు. గత కొంతకాలంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ తో కలిసి యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ క్షేత్రస్థాయిలో బాల్యవివాహాల నిర్మూలనకు నిరంతరం పనిచేస్తుందని అన్నారు. నిన్న సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి నవంబర్ 27 ను అంతర్జాతీయ బాల్యవివాహ వ్యతిరేక దినోత్సవంగా ఆమోదించి తీర్మానం చేసిందని ప్రకటించారు. గత మూడు సంవత్సరాలుగా నవంబర్ 27 ను జాతీయ బాల్య వివాహ నిరోధక దినోత్సవంగా నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందని అన్నారు. 2030 లోపు భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా ప్రకటించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎవరైనా బాల్య వివాహం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఇందిరా మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని బాలలతో కలిసి పనిచేయడం తనకు ఎంతో సంతోషం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పుస్తకాల్లోని పాఠాలు మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ నిజాయితీ జీవితంలో ముందుకు సాగడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తారని ప్రతి ఒక్కరిలోని ప్రత్యేకమైన ప్రతిభను వెలికితీసి సమాజానికి మంచి పౌరులను అందించడం ఒక ఉపాధ్యాయులకే సాధ్యమవుతుందని అన్నారు పిల్లలంతా ఇష్టపడి చదివి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అపజయాన్ని విజయానికి మెట్లుగా మలుచుకొని ముందుకు సాగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయునులందరినీ శాలువా పూలమాలలతో సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. బాలబాలలందరూ బాల్యవివాహానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాస్ షీ టీం కానిస్టేబుల్ కిరణ్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని బండారు ఇందిరా, కొరకొప్పుల సునీత, నిర్మల, నాగమణి, సుకన్య, జ్యోతి, రాధా, స్వాతి, ఉమాదేవి, సుమలత, యాస్మిన్, రజిని, సఫియా బేగం, సుజాత తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీసీ డబ్ల్యూ న్యూస్‌లో ప్రచురించిన వార్తకు స్పందన..

**● మైనారిటీ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష..**


PCW తెలుగు దినపత్రిక

"అర్హులకు అన్యాయం ఎందుకు? కుట్టు మిషన్ల పంపిణీలో పారదర్శకత ఎక్కడ?"

- TSOBBMS ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినా పేద మహిళలకు దక్కని ప్రభుత్వ పథకం అధికారులు స్పందించాలి..

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కరీంనగర్ జిల్లాలోని ఫతేపురా డివిజన్ లో గల ముస్లిం శాదిఖానాలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే అర్హత ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న పలువురు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకంపై ఆశలు పెట్టుకుని దరఖాస్తు చేసుకున్నామని, అర్హులైన ప్రతి మహిళకు న్యాయం జరిగేలా అధికారులు దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి కుట్టు మిషన్లు అందించాలని వారు కోరుతున్నారు. పేదరికంలో ఉన్న మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అర్హులకు ప్రయోజనం అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లు, మైనారిటీ స్కీములు అందకుండా పోవడానికి గల కారణాలను అధికారులు పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

epaper.pcwnews.in - Date: 04 Sep 2026 - Page 5
PCW News Broadcasting Pvt Ltd





**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** పీసీ డబ్ల్యూ న్యూస్‌లో ఇటీవల ప్రచురించిన మైనారిటీ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వార్తకు స్పందనగా తెలంగాణ సచివాలయంలో శనివారం విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. మైనారిటీ సంక్షేమ పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు ప్రయోజనాలు అందుతున్న విధానం, పెండింగ్ అంశాలు, అమలులో ఎదురవుతున్న సమస్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వివిధ మైనారిటీ సంక్షేమ కార్పొరేషన్ల చైర్మన్లు బియాబానీ ఖుస్రూ పాషా, దీపక్ జాన్, తాహెర్ బిన్ హమ్దాన్, ఒబేదుల్లా కొత్వాల్తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# అనర్హులకు బల్దియా షట్టర్లు?

**● RTIలో బయటపడిన 126 షెడ్ల కేటాయింపుల జాబితా**

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూన్యూస్):** కరీంనగర్ నగరంలోని డివిజన్ నెం.43, సివిల్ హాస్పిటల్ వెనుక భాగంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన 126 రేకుల షెడ్ల కేటాయింపులపై వివాదం నెలకొంది. షెడ్లకు సంబంధించిన పూర్తి కేటాయింపుల జాబితాను సవరణ్ స్ట్రీట్ కాంటెస్ట్ కార్పొరేటర్, ఎంఐఎం పార్టీ కార్యకర్త అన్నమెల్ల సురేష్ ఆర్టీఐ ద్వారా పొందినట్లు తెలిపారు.క్షేత్రస్థాయి సర్వే సమయంలో విక్రేతల జాబితాపై స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, అదే జాబితా ఆధారంగా షెడ్ల కేటాయింపులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కేటాయింపుల్లో నిజమైన వీధి వ్యాపారులకు ప్రాధాన్యత లభించిందా? అనర్హులకు షెడ్లు కేటాయించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కేటాయింపులపై అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. షెడ్ల కేటాయింపుల జాబితాను పూర్తిగా పరిశీలించి, అర్హతలను మరోసారి ధృవీకరించి, అవకతవకలు ఉంటే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కేటాయింపుల ప్రక్రియపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# ప్రజాసేసే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**● డోన్,పత్తికొండ నియోజకవర్గాల పరిధిలోని 77 చెరువులకు సాగు,తాగునీటి నీటి విడుదల**



**కర్నూలు సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూన్యూస్):** రెండు నియోజకవర్గాల్లోని ప్రజల, రైతుల అభ్యున్నతి చేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్లు అన్నారు.శనివారం హంద్రీనీవా కాల్వకు సంబంధించి డోన్ పరిధిలో,పత్తికొండ పరిధిలోగల 77 చెరువులకు తాగు, సాగు నీళ్లు వదిలే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ.శ్యాంకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు సకాలంలో లేకపోవడంతో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సాగునీటి అవసరాలతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని 77 చెరువులకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.77 చెరువులకు నీరు అందుబాటులోకి రావడంతో డోన్,పత్తికొండ నియోజకవర్గాల్లోని రైతులకు సాగునీటి భరోసా కలగడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు కూడా ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి నంద్యాల జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేల తరఫున నీటి విడుదలపై విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి నిమ్మల రామానాయుడుని, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమం, ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం రాజధానికి పెన్షనర్ల పయనం

**● పెన్షనర్ల పోరాటానికి వేలాదిగా కదలిరండి ● పీఆర్సీ, డీఏ కోసం నిరీక్షణకు ముగింపు పలకాలి ● జీవిత సంధ్యలో ఆరోగ్య భద్రత కల్పించాలి ● రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. మేరిపసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జీవితాంతం ప్రభుత్వ సేవలో ప్రజలకు అంకితభావంతో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ న్యాయమైన హక్కులకోసం మరోసారి పోరుబాట పట్టనున్నారు. పెన్షనర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కులు, న్యాయం, గౌరవం సాధన కోసం ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ హక్కుల సాధన సభకు వందలాదిగా తరలిరావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) రాష్ట్ర కార్యదర్శి వి. మేరిపసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య పిలుపునిచ్చారు.ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం ఖమ్మంలోని కృషిభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యవస్థకు దశాబ్దాల పాటు తమ సేవలను అందించిన పెన్షనర్లు నేడు తమ హక్కుల కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు.పదవీ విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాల్సిన వయస్సులో పెన్షనర్లు పీఆర్సీ, డీఏలు, ఆరోగ్య సేవలు, ఉద్యోగ విరమణ బకాయిల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్న సమయంలో హెల్త్ కార్డులు సక్రమంగా పనిచేయకపోవడం పెన్షనర్లను మరింత ఆందోళనకు గురిచేస్తోందన్నారు.పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పెన్షనర్ల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఉద్యోగ విరమణ బకాయిలను సత్వరం చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్ల సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. జీవితమంతా సమాజానికి, ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని పరిశ పుల్లయ్య పేర్కొన్నారు. పెన్షన్ అనేది దానం కాదని, ఉద్యోగులు తమ జీవితకాల సేవల ద్వారా సంపాదించుకున్న హక్కు అని స్పష్టం చేశారు. ఆ హక్కులను కాపాడుకోవడం కోసం ప్రతి పెన్షనర్ ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే హక్కుల సాధన సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు జేఏసీ తన ఉద్యమ కార్యాచరణను కొనసాగించాలని రాష్ట్ర కార్యదర్శి వి. మేరిపసుపాదం కోరారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత సానుకూల, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.పెన్షనర్ల సమస్యలను కేవలం ఆర్థిక అంశాలుగా కాకుండా వారి జీవన భద్రత, ఆరోగ్య పరిరక్షణ, ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాలుగా ప్రభుత్వం చూడాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ అన్నారు. పెన్షనర్ల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. జీవితాన్ని ప్రభుత్వానికి అంకితం చేసిన వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే నినాదంతో ఈనెల 10న జరిగే హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్‌బాబు, బోజెడ్ల కృష్ణకుమారి, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ఊడుగు సుధాకర్‌రావు, ఎండీ హుస్సేన్, పీవీఆర్‌కేవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# గురువుగా సేవలు..రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలు




**తలిశెట్టి సుబ్రహ్మణ్యం**

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

**విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతాం**

**వేంపల్లి సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూన్యూస్):** గురువుగా విద్యాబోధన చేసి,దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తలిశెట్టి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.వేంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తలిశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక మహోన్నత శక్తి అని, ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలు వర్ణనాతీతమని అన్నారు.క్రమశిక్షణతో మెలిగి రాష్ట్రపతి స్థాయికి ఎదిగి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

**క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాల సాధన..!**

సర్వేపల్లి రాధాకృష్ణన్ చూపిన బాటను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు.క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థులను అనుకున్న గమ్యం వైపు నడిపిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుందని,ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థులను కేవలం విద్యలోనే కాకుండా నైతిక విలువలు,క్రమశిక్షణతో తీర్చిదిద్ది భావిభారత పౌరులుగా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి,మహబూబ్ బాషా,చెన్నకేశవరెడ్డి,జనార్దన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులర్పించారు.

# 60 రోజుల్లో 531 మొబైల్ ఫోన్ల రికవరీ

**- ఆపరేషన్ మొబీ ట్రాక్'లో కడప జిల్లా పోలీసుల ఘనత**



**కడప, సెప్టెంబర్ 5 (పిసిడబ్ల్యూన్యూస్):**పోయిన, దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో వైఎస్సార్ కడప జిల్లా పోలీసులు మరో ఘనత సాధించారు. 'ఆపరేషన్ మొబీ ట్రాక్'లో భాగంగా జూలై 8 నుంచి సెప్టెంబర్ 4 వరకు కేవలం 60 రోజుల్లో 531 మొబైల్ ఫోన్లను సైబర్ క్రైమ్ పోలీసులు రికవరీ చేశారు. వీటి విలువ రూ.1.06 కోట్లు కాగా, బాధితులకు తిరిగి అప్పగించారు.తాజా రికవరీతో 'ఆపరేషన్ మొబీ ట్రాక్'లో 10 దశల్లో ఇప్పటివరకు మొత్తం 7,018 మొబైల్ ఫోన్లు రికవరీ చేయగా, వాటి మొత్తం విలువ రూ.13.73 కోట్లకు చేరింది. సిఈఐఆర్ పోర్టల్, ఐయంఈఐ ఆధారిత విశ్లేషణ, నెట్‌వర్క్ ట్రాకింగ్, డిజిటల్ ఫోరెన్సిక్స్, డేటా అనాలిటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీసులు ఫోన్లను గుర్తించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్ సిబ్బంది నిరంతర కృషి, సాంకేతిక నైపుణ్యం, సమన్వయంతో ఈ రికవరీ సాధ్యమైందన్నారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిమ్‌ను డిసేబుల్ చేయించడంతో పాటు బ్యాంకింగ్, యూపిఐ ఖాతాలను భద్రపరచుకుని, సిఈఐఆర్ లో ఐయంఈఐ నంబర్‌తో ఫిర్యాదు చేయాలని సూచించారు.మొబైల్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎ. మధు మల్లేశ్వర రెడ్డితో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, డీఎస్పీ ఎన్. సుధాకర్, ఇన్‌స్పెక్టర్ టి. రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.